విజన్-2047కు అనుగుణంగా అన్ని రంగాలలో అభివృద్ధి : కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-పాడేరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విజన్ -2047కు అనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖలూ ఆయా రంగాలలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా ప్రణాళికాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి విసి నిర్వహించిన కలెక్టర్ మాటాడుతూ మండల స్థాయిలో జివిఎ సాధనకు కృషి చేయాలని, అందుకు తగ్గ ప్రణాలికలు రూపొందించు కోవాలని సూచించారు. ముందుగా పశు సంవర్ధక శాఖను సమీక్షిస్తూ పశుభీమా, వాక్షినేషన్, డివార్మింగ్ చర్యలపై ఆరా తీసారు. పశు గణనను త్వరగా ప్రారంభించాలని సూచించారు.పశు సంపద పెరగాలని, వాటి ఉత్పత్తులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సచివాలయ ఫరిధిలో సంబంధిత వెటర్నరీ సర్జన్లు లక్ష్యాలను సాధించాలన్నారు.ఉద్యాన శాఖ సమీక్షలో నర్సరీలు ఏర్పాటు చేయడం ద్వారా వృద్ధి రేటు పెరుగుతుందని, ప్రస్తుతమున్న విస్తీర్ణాన్ని పెంచడం, పాడిన మొక్కలు స్థానంలో కొత్త మొక్కలు వేయడంతో పాటు ఎన్ ఆర్ ఇ జి ఎస్ ద్వారా తోటల పెంపకాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. కొన్ని మండలాలలో రెండు మూడు ఎకరాలు పెంచే యోచనలో ఉన్నారని, అందుకు ఉద్యాన శాఖ ఎందుకని మండిపడ్డారు. నేషనల్ బాంబూ మిషన్ ద్వారా వెదురు అభివృద్ధి చేయాలన్నారు. డ్వామా సమీక్షలో ప్రతి కుటుంబానికి కనీసం 90 పని దినాలు కల్పించాలని, సగటు వేతనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, జాబ్ కార్డులు లేని వారికి జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. సహకార శాఖ సమీక్షలో జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలను ఆయా సచివాలయాలకు అనుబంధ0గా ఉన్న గదులను కేటాయించాలని, అన్ని సహకార సంస్థల వివరాలను పూర్తిగా కంప్యూటరైజ్ చేయాలని ఆదేశించారు.మత్స్య శాఖ సమీక్షలో కనీసం ఆరు నెలల పాటు నిల్వ ఉన్న కాలువలు, గెడ్డలు గుర్తించి అందులో చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత చేపల చెరువుల దారులకు అవసరమైన సీడ్ సరఫరా చేయాలని సూచించారు. కమ్యూనిటి పరంగా రిజర్వాయర్లలో చేపల పెంపకానికి చర్యలు తీసుకోవాలని, వాటర్ బాడీల వినియోగంపై మత్స్యకారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సచివాలయాలలో అందిస్తున్న సేవలు సకాలంలో నాణ్యవంతంగా అందించా లన్నారు. పాఠశాలలు, పరిశరాలు పరిశుభ్రత, ఆధార ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆదార్ అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి సిపిఒ ఎస్ఎస్ఆర్కే పట్నాయక్, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖల అధికారులు జే.నరసింహులు, ఎస్బీఎస్ నంద్, రమేష్ కుమార్ రావు, శ్రీనివాస రావు, డ్వామా పిడి ఎం.శివయ్య, డిపిఓ లవరాజు, డివిజినల్ పిఒ విఎస్ కుమార్, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, మండలాల నుండి ప్రత్యేకాదికారులు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్టంలో ఏపార్టీకి లేని కార్యకర్తల శక్తి టీడీపీది

టీడీపీ సభ్యత్వ నమోదులో మంత్రి మత్స్యరాస మణికుమారి

విశాలాంధ్ర-జి.మాడుగుల : జి.మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నాయకులు కార్యకర్తలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం కార్యకర్తలకు అభిమానులకు ఎంతో భరోసా కల్పిస్తూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెట్టిందన్నారు. రాష్టంలో ఏపార్టీకి లేని కార్యకర్తల శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియను గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేసి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం చేసుకునే విధంగా కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని తెలిపారు. ఈ విధంగా పార్టీ కార్యకర్తలను ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ తెలుగుదేశం ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. ఈసాభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరుకు మట్టి ఖర్చుల కింద 10000/- ప్రమాదవశాస్తు మరణిస్తే 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. ఈ సభ్యత్వం నమోదు ప్రక్రియ 2నెలల పాటు జరుగుతుందని తెలిపారు. రాష్ట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు మాట్లాడుతూ కార్యకర్తలు తెలిపిన సందేహాలకు వివరణ ఇస్తూ, కార్యకర్తలు తెలిపిన సూచనలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్‌కుమార్, సంస్కృతిక విభాగం అధ్యక్షులు సమిరెడ్డి నాగబ్బాయి, ఎంపిటిసిలు గెమ్మెలి అప్పారావు, మతే రామరావు, మాజీ ఎంపీటీసీలు కొర్రారి చిన్న కొండబాబు, కోటా లక్ష్మణ రావు, కొండపల్లి సన్నీ బాబు, సర్పంచులు పాలసీ కృష్ణ మూర్తి, తల్లె సూరిబాబు,కొర్రారి బొంజుబాబు, కొండపల్లి సింహాచలం, మాజీ సర్పంచ్ తల్లే చిట్టి బాబు, సినియర్ నాయకులు మత్స్యరాస మత్స్యరాజు, మత్స్యరాస భీమరాజు, శోభా శ్రీను, వంజరి రమూర్తినాయుడు, బీసీసెల్ ఆధ్యక్షులు రమణ, బాలయ్యదొర, కొర్రారి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రిలో పడకేసిన వైద్యం' అనే కథానానికి కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర కథనానికి స్పందించి ఆసుపత్రిలో చర్యలు

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : మంగళవారం విశాలాంధ్ర పత్రికలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన వైద్యం మన్యంలో మెడికల్ కాలేజ్ అని గొప్పలు గిరిజనులు వైద్యం కోసం తిప్పలు కనరాని వెద్యులు అందుబాటులో లేని మందులు పనిచేయని ల్యాబ్లు అనే కథనానికి జిల్లా వేద్య అధికారులు స్పందించి డా. విశ్వమిత్ ఒక ప్రకటన విడుదల చేస్తూ పాడేరు జిల్లా ఆస్పత్రిలో సాంకేతిక సమస్య వల్ల సిటి స్కాన్ ఈ నెల 19వ తేదీ నుండి పని చేయడం లేదని స్పష్టం చేసారు. ఐతే సిటి స్కాన్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం కింద ఐఆర్ఐఎస్ (ఇన్ఫెర్ రేడియాలజికల్ అండ్ ఇమేజ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్) వారు నిర్వహిస్తున్నారని ప్రస్తుతానికి సిటి స్కాన్ అవసరమైన రోగులకు వారే స్వంత ఖర్చులతో విజయనగరం తీసుకు వెళ్లి స్కాన్ చేయిస్తున్నారని వివరించారు. ఐఆర్ఐఎస్ వారిని సిటి స్కాన్ వెంటనే మరమ్మత్తు చేయించాలని లేదా కొత్తది ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఐఆర్ఐఎస్ సంబంధిత ఇంజనీర్ ను రప్పించి పరిశీలించగా సిటి స్కాన్ పాడై0దని, ప్రపంచ వ్యాప్తంగా దాని కొనుగోలుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఆలస్యం జరుగుతోందని, ప్రస్తుతం సింగపూర్ లో లభ్యత ఉన్నందున తెప్పించి నవంబర్ మూడవ తేదీన ఇన్స్టాల్ చేసి సేవలందిస్తామని వారు పేర్కొన్నట్లు సూపరింటెండెంట్ వివరించారు.

పెదవలస ఆశ్రమ పాఠశాల పిల్లలకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం పెదవలస ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో డి బి సి ఎస్ వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా, పదిమంది పిల్లలకు కంటి అద్దాలు వచ్చాయన్నారు.

వాటిని పిల్లలకు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని, డిబిసిఎస్ ఎన్.వి.రమణ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, సిహెచ్ శ్రీనివాసరావు హాస్టల్ వార్డెన్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. ఒకరి మృతి

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని కొర్రాయి పెద అంజోడ గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొర్రెయి పంచాయితీ పరిధిలో ఉన్న పెద అంజోడ గ్రామానికి చెందిన పాంగి. ప్రసాదరావు(26) అనే గిరిజనుడు మంగళవారం ఉదయం ట్రాక్టర్ తో పొలం దుక్కు పనులకు వెళ్లారు. దుక్కులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ప్రసాద్ రావు సంఘటన స్థలంలో కొట్టుమిట్టడు తున్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారని చెప్పారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి శవ పంచనాను నిర్వహించి బాధితుడి కుటుంబీకులకు వైద్యులు అప్పగించడం జరిగిందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

గ్రామగ్రామాన తిరిగి సమస్యలను ప్రభుత్వం దృష్టిలోపెట్టి పరిష్కరిస్తాం : జనసేన పార్టీ

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం పంచాయతీ పరిధిలో గొందిపల్లి గ్రామస్తుల పిలుపుమేరకు గడుతూరి పరమేశ్వరరావు నాదేల సత్యారావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు గ్రామ పర్యటనలలో పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి రోడ్డు సమస్య వలన రాకపోకలకు నిత్యవసర సరుకులు గర్భిణీ స్త్రీలకు ప్రసవా సమయములో హాస్పిటల్ కి తీసుకొని వెళ్లాలన్న రోడ్డు లేక అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితిని డోలు మూతలతో సుమారుగా 5 కిలోమీటర్లు వరకు తీసుకొని వెళ్లాల్సి పరిస్థితి ఉందని గ్రామస్తులు చెప్పారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ కమ్యూనిటీ భవనం, గతంలో ఇచ్చిన ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట మాట్లాడుతూ గత ప్రభుత్వ ఏమీ చేయలేదని, జనసేన పార్టీ నుండి మీ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం మా వంతుగా కృషి చేయటానికి ప్రయత్నిస్తాం. అలాగే కూటమి ప్రభుత్వం దృష్టిలోపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామన్నారు. రాష్ట ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల ఆశయాలను నెరవేర్చడానికి జనసేన పార్టీ మండల నాయకులంతా కలిసి గ్రామ గ్రామానికి పర్యటన చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొయ్యం ఇమ్మెనుయెల్, ముట్టడం వెంకటేష్, దేశగిరి పొట్టి పడాల, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1 నుంచి 7 వరకు అమెజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్

విశాలాంధ్ర-పాడేరు : దీపాల పండగ సమీపిస్తున్న నేపధ్యంలో, అమేజాన్ ఫ్రెష్ 1 నుండి 7 నవంబర్ 2024 వరకు ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్ ని అందించనుంది. ఈ సందర్భంగా పలు ఉత్పత్తులపై భారీ ఆదాలు గొప్ప డీల్స్ అందిస్తోంది. పెద్ద విందు అందిస్తున్నా లేదా సంప్రదాయబద్ధమైన మిఠాయిలు తయారు చేస్తున్నా, తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, మిఠాయిలు, నిత్యావసరాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపును అమెజాన్ డాట్ ఇన్ అందిస్తోంది. ఈ దీపావళికి, మీరు ప్రాధాన్యతనిచ్చిన సమయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశీర్వాద్, బికాజీ, పార్లే, దావత్, టాటా సంపన్, డెట్టాల్ వంటి నమ్మకమైన బ్రాండ్స్ కోసం అమేజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేసుకోవచ్చని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇప్పటికే కస్టమర్లుగా ఉన్న వారు, కొత్త కస్టమర్ల కూడా అమేజాన్ ఫ్రెష్ ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్‌తో అతుల్యమైన ఆదాల ప్రయోజనాలను అత్యధికంగా పొందవచ్చు. అన్నారు.

పొలం పిలుస్తోంది ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

బెన్నవరం సర్పంచ్ సన్యాసమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి : రైతుల సమస్యలు తీర్చడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని బెన్నవరం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీలో మంగళవారం ఆమె అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ రైతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాల మేలు చేస్తుందని, ఈ కార్యక్రమంలో ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. శాస్త్రవేత్తలు రైతులను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ విత్తన శుద్ధి, అంతర పంట, కంచె పంట , ఆకర్షక పంట, కలుపు మందుల ఆవశ్యకత, రైతు సేవ కేంద్రం లోని ఎరువుల లభ్యత నానో యూరియా, డిఏపీ యొక్క వాడకం, రైతులకు అందించే రాయితీ వ్యవసాయ యంత్రాల గురించి వివరించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ సీజన్ వారీగా వచ్చే వ్యాధుల్ని ఎలా అరికట్టాలి, టీకాలు ఏ సమయంలో వేయించుకోవాలి, నత్తల నివారణకు మందులు ఎలా వాడాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీ సీఎస్ఎఫ్ అన్నవరం యూనిట్ ఇంచార్జి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బీజామృతం, ఘన జీవామృతం వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సొలభం కంతం నాయుడు, సొలభం కర్రీ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, మరిగల చంటిబాబు, జర్త రాజేంద్ర, జర్త భాస్కరరావు, పూజారి నాగేశ్వరరావు, చిన్నారావు, ఎం సత్తిబాబు, బిజెపి నాయకుడు ఉల్లి రమణ, మర్రి శ్రీను, జనసేన నాయకులు వంతల రాజబాబు, కె మత్స్యరాజు తదితర ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, పంచాయతీ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసి ఉన్న సీల్ వేయబడిన తాళాలు, వెలుపల ఉన్న సీసీ కెమెరాల పనితీరును గమనించారు. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బందికి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బలిజిపేట : మండల కేంద్రంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ విగ్రహంవద్ద నాయకులు ,కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగరంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు, నాయకులు గుల్లిపల్లిమురళి, రామ్మోహన్ రావు,శ్రీనివాసరావు, అప్పారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-సీతంపేట : మన్యం జిల్లా మర్రిపాడు పంచాయతీ లోని ఎగువదారబంధం గ్రామంలో గిరిజన సంఘం సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణరావు, జిల్లా నాయకులు ఎం. తిరుపతి రావు మాట్లాడుతు నడిమి దారబంధం, దిగువ దారబంధం, రంగంవలస, పెద్దగూడ, మూలగూడ, గుడిగుడ్డ, ఉసిరికి పాడు, ఎకువ దారబంధంగిరిజన గ్రామాలకు రహదారులు, తాగునీరు, స్కూల్ భవనం, పక్కా గృహాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐటీడీఏ లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించు కునే నాదుడే లేరని ప్రజలు వాపోయారని అన్నారు. నెలరోజులు లోగ అధికారులు ఈ సమస్యలు పరిష్కరించాలని, లేనియాడాల ఐటీడీఏ వద్ద ఆందోళన చెప్పడతామని ప్రభుత్వం ను హెచ్చరించారు. 15 మంది తో కమిటీ ని ఎర్పాటు చేశామన్నారు.

జాతీయ ఆయుర్వేద దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : జాతీయ ఆయుర్వేద దినోత్సవం (ధనత్రయోదశి-ధన్వంతరి జయంతి) సందర్భంగా బూర్జ ఆయుర్వేదిక్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో డాక్టర్ తెర్లి హేమక్షి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మొట్టమొదటి భారతీయ వైద్యమైన ఆయుర్వేదం ఆవిర్భావానికి మూల కారకులైన ధన్వంతరి ఆవిర్భావం గురించి తదుపరి ఇతిహాసాలు, సంహితలలో ఆయుర్వేదము ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. జరిగింది. బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీని కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సూరిదేముడు, హెచ్ ఎం రామకృష్ణల ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు, వాటిఉపయోగాలు గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈకార్యమంలో ఆయుష్ సిబ్బంది, యోగ ఇన్స్ట్రక్టర్ లు పాల్గొన్నారు. ఈసందర్భగా అవార్డు గ్రహీత ఏఎన్ఎం పద్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

చినమేరంగి సిఐగా తిరుపతిరావు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: చిన మేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా టీవీ తిరుపతిరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా దీపావళి పండగ దృష్ట్యా అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు అమ్మిన, షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సబ్ కలెక్టర్ నుండి అనుమతులు తీసుకొని షాపులు నిర్వహించాలన్నారు.

అన్ని గిరిజన గ్రామాల్లో పాఠశాలలకు అలెవెన్సులు ఇవ్వాలి : యుటిఎఫ్

విశాలాంధ్ర-కురుపాం : ఏజెన్సీ రెవిన్యూ గ్రామాలకే కాకుండా అన్ని పాఠశాలలకు ఎస్ సి ఎ, ఎహెచ్ఆర్ఎ ఎలవెన్సులు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో జి. శివడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవాలు పిలుపు మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరి శిఖర గ్రామాల్లో ఉన్నటువంటి పలు పాఠశాలల ఏజెన్సీ ఎల్వాన్సలు అందడం లేదని ఉపాధ్యాయ సమస్యలు తనదృష్టికి తీసుకువచ్చారని కేవలం రెవిన్యూ గ్రామాల్లో మాత్రమే ఏజెన్సీ ఎల్వాన్సలు ఇచ్చి గిరి శిఖర గ్రామాల పాఠశాలలకు ఇవ్వకపోవడం అన్యాయం కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే అన్ని పాఠశాలలకు ఏజెన్సీ ఎల్వన్సులు ఇచ్చేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బి. కరువులు, చలపతిరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

31 నుండి ఉచిత గ్యాసు సిలిండర్ల పథకం అమలు : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా అర్హులైన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా రేపటినుండి అందజేయడానికి శ్రీకారం చుట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈపథకం క్రింద అర్హులను గుర్తించుటకు ఈ క్రింద తెలిపిన వ్యక్తిగత సమాచారంకల్గి ఉండాలన్నారు. ఆధార్ కార్డు నెంబరు, రేషన్/బియ్యం కార్డు నెంబరు, ఆధార్ నెంబరుతో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా (ఎకౌంటు) నెంబరు, గ్యాస్ కనెక్షన్ నెంబర్లు కలిగి ఉండి సంభందిత ఆయిల్ అండ్ గ్యాస్ కంపినీలు మరియు గ్యాస్ ఏజేన్సీల వద్ద సరిచూసుకోవాలన్నారు. ఈపథకం క్రింద ప్రయోజనం పొందకోరు లబ్దిదారులు తమ గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కొరకు బుకింగ్ చేసి గ్యాస్ ధరడబ్బులను గ్యాస్ ఏజెన్సీ వారికి మొదట చెల్లించవలయునని చెప్పారు. పిమ్మట సదరు లబ్దిదారుడు అర్హులు అయినచో తమ మొబైల్ నెంబరుకు ఒక మెసేజ్ వస్తుందని, అలా మెసేజ్ వచ్చిన లబ్దిదారునకు తాము ఇదివరలో గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన మొత్తము పైకం తిరిగి పట్టణ / గ్రామీణ ప్రాంతములవారికి 48గంటల్లోగా వారి బ్యాంకు ఖాతా నందు జమచేయబడునని అన్నారు. ఈపథకం క్రింద మొదటసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్దిదారులు తేది 29.10.2024 నుండి 31.03.2025 వరకు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకొనవలెనని తెలిపారు. కావున లబ్దిదారులు ఎవరు గ్యాస్ బుకింగ్ కొరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మూడు (03) సిలిండర్లు ఉచితంగా నాలుగు నెలలకు ఒకసారిక్రింద తెలిపిన నెలలో అందజేయబడునని చెప్పారు. ఏప్రిల్ నుండి జూలై వరకు ఒకసారి,ఆగస్ట్ నుండి నవంబర్ వరకు రెండోసారి, డిసెంబర్ నుండి మార్చి వరకు మూడోసారి అందజేయడం జరుగుతుందన్నారు.ఎవరైనా లబ్దిదారులు తమ వద్ద పైన తెలిపిన నాలుగు సమాచారము లలో ఏదయిన సమాచారం లేనిచో అట్టి లబ్దిదారులు సదరు సమాచారమును సంభందిత సంస్థలు మరియు శాఖల నుండి పొందిన పిదప అట్టి సమాచారం నమోదు చేసిన పిమ్మట వారికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం వర్తింప జేయడం జరుగునని అన్నారు. త్వరలోనే ప్రభుత్వము వారు ఈవిషయమై ఎటువంటి సమస్యలు ఉన్న గ్రీవెన్సులో పిర్యాదు చేసుకునే వెసులబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ ఫధకం లబ్దిదారులు వినియోగించుకుని ఎటువంటి అవకతవకలకు గాని, బ్లాక్ మార్కెట్లో అమ్ముటకు గాని పాల్పడరాదని జిల్లాలోని లబ్ది దారులు అందరకు విజ్ఞప్తి చేశారు.

మండల రెవిన్యూ అధికారులు ఇంత ఘోరమా... ?

- పేదలైన ముసలివారి స్థలం పెత్తందార్లకు అప్పచెబుతారా...?
- ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి తాడంగి ప్రభాకర్ సూటి ప్రశ్న

విశాలాంధ్ర-మక్కువ : మండలం సారాయివలస గ్రామంలో ఆవాల అప్పలస్వామి యాదవుడు, ముసలి వారి ఇళ్ల స్తలం పెత్తందారీ అయిన అల్లు అన్నపూర్ణమ్మకు అనధికారికంగా అప్పచెప్పడం న్యాయమా? అని గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన సరాయివలసలో ఆ కుటుంబసభ్యులతో కలిసి ఆవాల అప్పలస్వామి ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరాయివలసాలో గత 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్లస్తలాలు కోసం భూమి కొనుగోలు చేశారని ఆభూమిలో ఆవాల అప్పలస్వామి గత 30 సంవత్సరాలుగా పూరి ఇళ్లు కట్టుకొని జీవిస్తున్నారు అని అన్నారు. 1996 సంవత్సరంలో పొజిషన్ సర్టిఫికేట్ ఇచ్చారని, స్థలం వారి అనుభవంలో వుందని ఆ స్థలాన్ని పెత్తందారీ అయిన అల్లు అన్నపూర్ణమ్మకు అపజెప్పడానికి మండల తహశీల్దార్ పోలీస్‌లను తెచ్చి ఆవాల అప్ప లస్వామి వారి కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేశారని అన్నారు, సదురు అల్లు అన్నపూర్ణమ్మ ఇంటికి ఆవాల అప్పల స్వామి స్థలానికి,అల్లు అన్నపూర్ణమ్మ ఇంటికి 6అడుగుల ఎత్తు ఎక్కువ, తక్కువ వుంటుందని, గతంలో కూడా అన్నపూర్ణమ్మ అప్పలస్వామి స్థలం రెండడుగులు దౌర్జన్యంగా ఆక్రమించు కుందని మళ్ళీ రెవిన్యూ అధికారులు స్థలం అన్నపూర్ణమ్మకు అప్పచెప్పడానికి చూడడం ఘోరమని అన్నారు, సదరు అన్నపూర్ణమ్మ ఇప్పటికే ప్రభుత్వ స్తలంలో 3 సెంట్లు ఇళ్లు కట్టుకుందని, గ్రామంలో పెద్ద పెంకుటిల్లు వుందని ఆటువంటి వారికి మళ్ళీ ఇళ్ల స్థలం అప్పాచెప్పడం ఘోరాతి ఘోరామని అన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు ఆవాల అప్పల స్వామి స్థలం ఆయనేకే వుండేటట్లు చూడాలని దౌర్జన్యం చేయడానికి చూస్తున్న అల్లు అన్నపూర్ణమ్మ పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. లేకపోతే పేదలందరిని కదిలించి పోరాడతామని హెచ్చరించారు.

నవంబరు నుండి వసతి గృహాల్లో రాత్రి బస

విశాలాంధ్ర-పార్వతీపురం : నవంబరు నుండి వసతి గృహాల్లో ప్రత్యేక అధికారులు రాత్రి బస చేయాలని కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి బసచేసి శుక్రవారం ఉదయం 6 గంటల నుండి గ్రామంలో పర్యటన చేయాలని ఆయన స్పష్టం చేశారు. తమ పర్యటనలో బహిరంగ మలవిసర్జన జరగకుండా అవగాహన కల్పించాలని, తాగు నీరు పరిస్థితి, తక్కువ బరువు గల పిల్లల వివరాలు, బడి బయట పిల్లల వివరాలు, గృహ నిర్మాణాలు పరిశీలించాలని ఆయన అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారు లతో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మంగళ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణ లేఅవుట్ సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. ఎడ్ల బల్లు, ట్రాక్టర్ లలో ఇసుక ను తీసుకువెళ్లవచ్చన్నారు. అయితే జేసిబితో తవ్వరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణాలు, తాగు నీటి పథకాలు ఉన్న ప్రాంతాలలో ఐదు వందల మీటర్ల పరిధిలో తవ్వకాలు జరపరాదని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు, సేవలను పక్కాగా గుర్తించి విభజించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజలకు పీజీఆర్ ఎస్ పై స్పష్టంగా వివరించాలన్నారు. ఉపాధిహామీ పథకంలో రాష్టంలో ప్రథమ స్థానం దక్కుటకు కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్ ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె.చలపతిరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.వరప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా భూగర్భజలాల అధికారి ఏ.రాజశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15న జన జాతీయ గౌరవ్ దివస్

విశాలాంధ-పార్వతీపురం : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా పియంజన్ మాన్ కార్యక్రమం నవంబర్ 15న జన జాతీయ గౌరవ్ దివస్‌గా మెగా ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. మంగళవారం సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో ఐటిడిఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పి యం జన్ మాన్ లబ్ధిదారుల వివరాలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అవసరమగు మౌలిక వసతులు కల్పన వివరాలు సమర్పించాలని అన్నారు. గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు.

దీపావళి సామాన్లకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ కే.నీలకంఠం

విశాలాంధ్ర-కొమరాడ : దీపావళి పండగ పురస్కరించుకొని మందు గుండు సామాగ్రి అమ్మడంగాని, నిల్వ ఉంచడంగాని చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నీలకంఠం హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎవరైనా మందుగుండు సామాగ్రి అనుమతులు లేకుండా అమ్మితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని దీపావళి సామాగ్రి అమ్మినవారు తప్పనిసరిగా సబ్ కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా దరఖాస్తుచేసి తాత్కాలిక లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే దీపావళి సామాన్లు అమ్మకాలు చేయవచ్చున్నారు. మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు అమ్మిన, నిల్వ ఉంచిన తమకు సమాచారం ఇవ్వాలని అయన ప్రజలను కోరారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

వి.ఆర్.పురం బీసీ కాలనీ సమస్య పరిష్కారం ఎప్పుడు?

సర్వేలో ఉందని 2008లో ఇళ్ల సర్వే ఎలా చేశారు ?
బీసీ కాలనీకి అసలు పోలవరం సర్వే ఉన్నట్లా? లేనట్లా?
ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు నోరు ఎందుకు మెదపడం లేదు?

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వి.ఆర్.పురం, బీసీ కాలనీ గ్రామం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్య పోలవరం సర్వే. బీసీ కాలనీ చరిత్ర చూసుకుంటే వి.ఆర్.పురంలోని వడ్డి గూడెం గ్రామానికి చెందిన గ్రామమే. పూర్వం వడ్డిగూడెం గ్రామంలో వరదలకు, వరద ముంపు కు కొంత భూమి కోతకు గురవడంతో అక్కడ ఉన్న ప్రజలకు స్థలం సరిపోక ప్రభుత్వం ఎగువ ప్రాంతమైన ఇప్పుడు ఉన్నటువంటి బీసీ కాలనీలో స్థలాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ అన్ని కులాలు వారు పునరావాసం భాగంగా ఏర్పడిన వి.ఆర్.పురం కాలనీయే ఈ కాలనీ. ఈ కాలనీ పేరు మారడానికి కారణం ఈ కాలనీలో బీసీ హాస్టల్ (బాలుర వసతి గృహం) ఉన్నందున ల్యాండ్ మార్క్ చెప్పడానికి ప్రతి ఒక్కరూ బీసీ హాస్టల్ ఉన్న కాలనీ అని సంబోధించేవారు. కొంతకాలం అలా నడుస్తూ అది బీసీ కాలనీగా రూపాంతరం చెందింది. ముందుగా హరిజన కాలనీగా పేరు చలామణిలో ఉండేది. పూర్తిగా బిసి హాస్టల్ పేరు మీదగా బీసీ కాలనీ పేరు ఏర్పడటం జరిగింది. ఇది సుమారు 1970-1980 మధ్య కాలంలో జరిగిన సంఘటన అప్పటినుంచి ఎటువంటి తారత మ్యాలు లేకుండా జీవనం సాగుస్తూండేవారు ఈ బీసీ కాలనీ ప్రజలు. ఇక్కడ ప్రజలు కొంతమంది వ్యవసాయదారులుగాను కొంతమంది వ్యవసాయ కూలీలుగాను జీవనం సాగించేవారు. 2008 నుండి పోలవరం ప్రాజెక్టు, సమస్య మొదలైంది. ఈ బీసీ కాలనీ పోలవరం ప్రాజెక్టులో భాగంగా ముంపునకు గురవుతుందని తెలియజేయడం జరిగింది. 2008 నాటి నుండి మీ కాలనీ సర్వేలో ఉంది సర్వే జరుగుతుంది అని అధికారులు నాయకులు అప్పటి ప్రభుత్వం చెబుతూ వచ్చింది. కొంతకాలం గడిచిన తర్వాత వడ్డిగూడెం గ్రామ పంచాయతీని పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాల్లో తీసుకుని సర్వేలు చేయడం జరిగింది. పంచాయతీ మొత్తం సర్వేలో

చేయించాల్సిన పరిస్థితి పోయి ఈ బీసీ కాలనీకి సరిహద్దు వివాదం ముందుకు తీసుకువచ్చారు.. బీసీ కాలనీ హ్యాబిటేషన్ వి.ఆర్.పురం లోనే ఉంది. అయితే రెవిన్యూ ప్రకారం రేఖపల్లిలో చూపిస్తుందని అధికారులు చెప్పడం జరిగింది. పూర్తి సమాచారం అంటూ సంబంధిత అధికారులు, ప్రభుత్వాలు సైతం ఎంతకు స్పష్టం చేయక పోవడం గమనార్హం. ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వం మారిన సమయంలోను, అధికారులు మారిన సమయంలోను పదేపదే ఈ సమస్య కోసం తిరగని ఆఫీసులు లేవు. ఈ సమస్యకు సమాధానం చెప్పే అధికారులు నోరు ఎందుకు మెదపడం లేదు. ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదు. వరదలతో, జీవనోపాధి కోల్పోవడం, ఆర్థికంగా నష్టపోవడం, ప్రతి ఏట శబరి గోదావరి వరదలకు ఇబ్బందులు పడటం, ఎంతకాలం నష్టపోవాలంటు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతుంటే వచ్చిన ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంలో ఉన్న శ్రద్ధ, పోలవరం నిర్వాసితుల మీద ఎందుకు ఉండటం లేదు. వీటన్నిటికీ ప్రభుత్వం సమాధానం చెబుతుందా? ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్తారా? పోలవరం ముంపు నిర్వాసితుల సమస్య పరిష్కారం ఎప్పుడు? అటు ఎమ్మార్వోలు, పోలవరం స్పెషల్ కలెక్టర్లు, సదరు బీసీ కాలనీ ఇల్లు రేఖపల్లి గ్రామంలో సర్వే. నెం. 84,85, 87,89 లోకి వచ్చుచున్నావని రఫ్ సర్వే ప్రకారం మొత్తం 209 స్ట్రక్చర్స్ ఉన్నాయని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చినటువంటి ఎల్.పి షెడ్యూల్ సర్వే.నెం. 84, 85, 89 కొంతమేరకు మేడ్డ్‌గా ఉండి, సర్వే నెం.87 నాట్ సబ్‌మెర్జ్‌గా ఉంది. ఎల్.పి షెడ్యూల్లోని కాంటూరు లైన్ పరిశీలించగా బీసీ కాలనీలో ఉన్నటువంటి ఇల్లు ముంపునకు గురికావడం లేదని, స్పెషల్ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి ఇచ్చినటువంటి మౌలిక ఆదేశాలు ప్రకారం లాడార్స్ సర్వేలో ఉన్నటువంటి కాంటూర్ లైన్ ప్రకారంగా స.నెం. 84, 85 పార్ట్లో ఉన్నవని స.నెం. 87,89 ముంపులో లేదని స్ట్రక్చర్స్ సర్వేలోని లొకేషన్ స్కెచ్ ప్రకారం 111 ప్లాట్లు ముంపులో ఉన్నవని, మిగతా 98 ప్లాట్లు ముంపునకు గురి కావడం లేదని తేల్చడం జరిగింది. ఇక్కడ ప్రజలకు రోజుకో సమాధానం చూసి ఆలోచనలు పడ్డారు. ఈ ప్రభుత్వం అయినా మొత్తం 209 ప్లాట్లు సర్వే చేస్తారా? లేదా 111 ప్లాట్లు మాత్రమే సర్వే చేస్తారా? మిగతా 98 ప్లాట్లు సంగతి ఏమిటి స్పష్టత తెలియాలసి ఉంది. ప్రతి ప్రభుత్వం వచ్చినప్పుడల్లా మీ కాలనీ సర్వే చేస్తాం, మీకు న్యాయం జరుగుతుందని, చెబుతూ కాలాన్ని ఎల్లవుచ్చుతున్నారు తప్ప ఈ చిక్కుముడికి సమాధానం చెప్పడం లేదు. గత ప్రభుత్వంలో నామమాత్రపు సర్వేలు చేసి జనాలను మభ్య పెట్టించారు. మరి ఈ ప్రభుత్వం లోనైనా ఈ బీసీ కాలనీ చిక్కుముడిని విప్పుతారా? అటు ప్రభుత్వం, ఇటు అధికారులు, నాయకులు ఏం సమాధానం చెప్తారో? ప్రజల ఆవేదన పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకు? అధికారులు, నాయకులు అవసరాల కోసమేనా? నిర్వాసితుల జీవితాలతో ఆటలెందుకు ఇప్పటికైనా వీటిన్నటికి సమాధానం దొరుకుతుందా? అని వేచి చూడాల్సిందేనా?... అని బీసీ కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

జిల్లా వైద్యాదికారి డాక్టర్ విజయపార్వతి

విశాలాంధ్ర-కురుపాం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు24 గంటలు అందించాలని జిల్లా వైద్యాధికారి విజయపార్వతి అన్నారు. మంగళవారం మండలంలోని నీలకంఠాపురం, మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, సమస్యలు రోగులతో మాట్లాడితెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో మందులు నిల్వలు, రికార్డులు, పరిశీలించారు. ఏజెన్సీలో జ్వరాలు, పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యులు అభినవకుమార్, అమరసింహారెడ్డి, ప్రజ్ఞ, హర్ష వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో వివిధ హెూదాలలో పనిచేస్తున్న పోలీస్ కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తమ సొంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేశారు. పోలీస్ వారోత్సవాల్లో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని రెండు రోజులపాటు ఏర్పాటు చేశారు.జిల్లా ఏర్పాటు అయ్యాక తొలిసారిగా పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.సమాజంలో పోలీసులు పాత్రను గుర్తించి వారి ఆరోగ్యాన్ని గురించి ఆలోచన చేసి పలు విభాగానికి చెందిన వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది తో మాట్లాడి అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.తొలి రోజు, రెండు రోజు 500 మంది పోలీసులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వారికి అవసరమైన మందులు అందించారు. వందలాదిమందికి ఈసీజీ పరీక్షలు, రక్త నమూనాలు చేసి వారి ఆరోగ్య పరిస్థితి వైద్య నిపుణులు తెలుసుకున్నారు.వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సూచనలు సలహాలు వైద్య నిపుణులు అందజేశారు.ఈ అవకాశాన్ని పోలీసులు అంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాట తొలి అమరులు కామ్రేడ్స్ కోరన్న, మంగన్నల వర్ధంతి సభ

విశాలాంధ్ర-మక్కువ : గిరిజనులపై జరుగుతున్న దోపిడీ, పీడనలు అంతమవ్వాలని దున్నేవాడికే భూమి అనే నినాదంతో జరిగిన శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటంలో భూస్వాముల దొంగ కాల్పుల్లో మరణించిన తొలి అమరులు కామ్రేడ్స్ కోరన్న, మంగన్నలకు నివాళులర్పిస్తూ ఈరోజు మార్కొండపుట్టి ఏరియా తెలగడ వలస గ్రామంలో రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఊయక ముత్యాలు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో నాగరిక సమాజానికి దూరంగా ఉన్న ఆదివాసీలపై జరుగుతున్న దోపిడీ దౌర్జన్యాలను చూసి 1958 వ సంవత్సరం నుండి వారిని సంఘటితం చేసే కృషి ని కమ్యూనిస్టు పార్టీ చేపట్టిందని అందులో భాగంగా గిరిజన సంతల్లో జరుగుతున్న దోపిడీని ప్రశ్నించడం ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాన్ని ఎదిరించడం భూస్వామ్య, సావుర్ల అధిక వడ్డీరేట్లు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఉద్యమించడం, చివరకు గిరిజనుల నుండి కాజేసిన భూములను స్వాధీనం చేసుకోవడం వరకు ఈ పోరాటం సాగిందని అన్నారు. గిరిజన సంఘానికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేని భూస్వాములు 1967వ సంవత్సరంలో అక్టోబర్ 31 వ తేదీన మొండెంఖల్ గ్రామంలో జరుగుతున్న గిరిజన సంఘ మహాసభకు వెళు తున్న ఆదివాసీలపై భూస్వామ్య వర్గం కాల్పులు జరిపి కామ్రేడ్ ఆరిక కోరన్న, కొండగొర్రి మంగన్నలను హత్య చేసిందని అన్నారు. అయితే ఆ పోరాటం మరింత ఉధృతంగా సాగిందని భూస్వాములకు కొమ్ము కాసిన దోపిడీ ప్రభుత్వాలు గిరిజన ఉద్యమ నాయకులైన వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, పంచాధి కృష్ణమూర్తి, తామాడ గణపతి, సుబ్బారావు పాణిగ్రాహి, చాగంటి భాస్కరరావు, దేవినేని మల్లికార్జున, పంచాది నిర్మల, అంకమ్మ, సరస్వతి ఇంకా అనేకమందిని దాదాపు 360 మంది హత్య చేశారు అని అన్నారు అయినా పోరాటం ఇతర ప్రాంతాలకు విస్తరించి అమరవీరుల ఆశయాలను భుజానికి మోస్తూ ముందుకు సాగిందని ఆ పోరాట కర్తవ్యాలు ఇంకా మన ముందు ఉన్నాయని వాటిని సాధించుకోవడమే మన ముందున్న లక్ష్యం అని ప్రకటించారు. రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పీడిక ఆసిరి మాట్లాడుతూ ఆ పోరాట ఫలితంగానే ఈ ప్రభుత్వాలు కొన్ని సంస్కరణలు చేపట్టి ఏజెన్సీలో 1/70 చట్టం, ఐటీడీఏ, జీసీసీ, సంక్షేమ పథకాలు, భూసంస్కరణలు చేపట్టాయి అని కానీ వాటినివాటిని సక్రమంగా అమలుపరచలేదని వాటి అమలు కోసం మనం మరల ఉద్యమించాలని అన్నారు. ఈనాడు బహుళ జాతి సంస్థలకు మన అడవులను కొండలను అప్పజెప్తున్నారని మన అడవులను నాశనం చేస్తున్నారని ఇప్పుడు మనం ఉద్యమించకపోతే మన మనుగడని కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎం. ప్రసాద్, కె.చిన్నప్ప తదితరులు అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి 200 మంది గిరిజనులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య డిమాండ్

విశాలాంధ్ర-అనంతగిరి : గిరిజన సంఘం కార్యాలయంలో కొత్తవలస నుండి అరుకు రైల్వే లైన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సంవత్సరం పొడవునా పని కల్పించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అన్స్కిల్డ్ కార్మికులకు జీవో ప్రకారం రోజుకు 526 రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టులు మాత్రం 10 వేల 290 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు సంబంధిత రైల్వే అధికారులు స్పందించి శ్రమ దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ యూనియన్ ప్రెసిడెంట్ కొట్యడ సన్యాసిరావు జన్ని దేముడు దూరు పోలయ్య జన్ని క్రిష్ణ కించూరు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్.వెంకంపేట గ్రామంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-సీతానగరం : మండల వ్యవసాయ అధికారి అవినాష్ సమక్షంలో మండలంలోని ఆర్ వెంకంపేట గ్రామంలో మంగళవారం నాడు రైతులతో కలసి పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలు రైతులు సిసీఆర్సి కార్డ్ తీసుకున్న వారు తప్పనిసరిగా బ్యాంకు లోను తీసుకోవడానికి అర్హులని, అలాగే ఈచట్టం ద్వారా యజమాని భూమికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా కౌలు రైతులు 2024 చట్టం రూపొందించబడుతుందన్నారు. కావున నేరుగా బ్యాంకుకి వెళ్లి తాము పండించిన పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణం తీసుకోవచ్చున్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్ ,వ్యవసాయ డైరెక్టర్ ఢిల్లీరావుల ఆదేశానుసారం రైతులకు తెలియచేయటం జరుగుతుందని తెలిపారు .అలాగే రైతులు రాబోయే ఖరీఫ్ కాలంలో నవధాన్యసాగు అలవాటు చేసుకోవాలని, దీనివలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని,నేలలో సారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచ్ ఉమా ,గ్రామ పెద్దలు, రైతులు వ్యవసాయ, పశుశాఖ అసిస్టెంట్ లు రైతులు పాల్గొన్నారు.

వెంకంపేటలో నీటి సమస్య లేదు

జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ప్రభాకరరావు వెల్లడి

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం పట్టణ శివారులోని చినబొండపల్లి, దిగువన ఉన్న వెంకంపేట, ఎంఆర్ నగరంలలో ప్రస్తుతం నీటి సమస్య లేదని జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకంపేటలో 3,013 జనాభా ఉందని, ప్రస్తుతం 60కి.లీ. నీరు అందు బాటులో ఉందని,14బోర్‌వెల్స్ ఉన్నాయని,బాగాపని చేస్తున్నాయని తెలిపారు. చినబొండపల్లి గ్రామంలో 2,623 జనాభా ఉండగా,90కి.లీ తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, 10 బోర్‌వెల్స్ కూడా బాగానే పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎం.ఆర్.నగరం గ్రామ జనాభా 1500కాగా,ప్రస్తుతం ఉన్న తాగునీటి సౌకర్యాలు 90కి.లీ సామర్థ్యం కలిగి ఉందని,12 బోర్‌వెల్స్ ఉన్నాయని, మంచి స్థితిలో పనిచేస్తున్నట్లు తెలిపారు.ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఇప్పటికే ఉన్న సీపీ డబ్ల్యూ ఎస్ స్కీమ్ ఎయిర్ వాల్వ్ కు చిన్న పాటి మరామ్మతు చేపట్టవలసి ఉందని, ఆపని పురోగతిలో ఉందన్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో ఎటువంటి తాగునీటి సమస్య లేదని ఆయన చెప్పారు.

ముగిసిన విశ్వశాంతి శ్రీమత్ భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని సువర్ణముఖీనది ప్రక్కనగల శ్రీవేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీనారసింహ స్వామి దేవాలయాల ప్రాంగణంలోవారం రోజులపాటు విశ్వశాంతిశ్రీమద్ భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం కార్యక్రమంలు ఘనంగా జరిగాయి. గత మంగళవారం వేదమంత్రాల సాక్షిగా ప్రారంభమైన ఈ కార్యక్రమాలు మంగళవారం అవబృతం కార్యక్రమంతో ముగిసాయని ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలియజేశారు. పనసలవలస శ్రీవైష్ణవఆచార్యపీఠం పరం పరాగత పీఠాధిపతి శ్రీమత్ తిరుమల రంగనాథం అయ్యాంవార్లం ప్రత్యక్ష పర్యవేక్షణ లోను, శ్రీమాన్ పీసపాటి రామానుజాచార్యులు బ్రహ్మోత్సవమున కార్యక్రమాలు జరిగాయి. భాగవతం పరీక్షిత్ మహారాజుకు శ్రీసుఖమహర్షి ఏడు రోజులలో ఉపదేశించిన భాగవతం అలా ఏడు రోజులలో సప్తాహ రూపంగా యజ్ఞం చేయడం మన హైందవ సంస్కృతి అని తెలిపారు. ప్రతి దినం దశమ స్కంధం హెూమం సాయంత్రం వేళ భాగవత పురాణ కాలక్షేపం చేపట్టారు. ప్రతి దినం ఉదయం ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఇష్టి రూపంలో హెూమం చేయడం భాగమతి సప్తాహంలో ఒక భాగమని తెలిపారు. శ్రీకృష్ణ జననం, గోవర్ధనోద్ధరణం, విలూకాల బంధనం దృశ్యరూపంగా చూపించడం జరిగింది. నాలాయిరం దివ్య ప్రభంద విన్నపం, ఉత్సవాంత పూర్ణాహుతి, అవబృతం రుక్మిని సత్యభామ సంత కృష్ణ కళ్యాణంతో ఈఉత్సవం ముగిసింది. ఇంద్రుడు కురిపించిన్ రాళ్ళ వాన నుంచి గోపాలులు గోపికలను రక్షించ దానికై గోవర్ధన పర్వతాన్ని చిటికిన వేలిపై నిలిపిన ప్రత్యక్ష దృశ్యం ప్రజలచే తేబడిన మధుర పదార్థాల వినియోగం ప్రజలని భక్తి భావంలో ముంచేసింది. ఈ కార్యక్రమంలో ఋత్విక్కులు కాందూరి శ్రీనివాసాచార్యులు (పెందుర్తి), విజయనరంకు చెందిన పీసపాటి కృష్ణమాచార్యులు, గుడిమెళ్ళ జగన్నాథచార్యులు, కాందూరి శేషావతారం, పీసుపాటి రామావతారం, సముద్రాల రామానుజా చార్యులు, మండా విశ్వరూపాచార్యులు (విశాఖ), కుమ్మరిగుంట్ల రామానుజాచార్యులు (రాజాం), పీసపాటి సూర్యనారాయణాచార్యులు (నరసన్న పేట), శృంగారం మారుతి (విశాఖ), కాందూరి శ్రీనివాసాచార్యులు (విజయనగరం), పీసపాటి పవన్ కుమార్, మార్గపూరి శ్రీకర్, కాందూరి జగదీష్, కృష్ణ మోహన్ లు దగ్గరుండి ఈజ్ఞానయజ్ఞ కార్యక్రమంలు నిర్వహించారు. వారంరోజులపాటు జరిగిన ఈకార్యక్రమాలద్వారా భక్తులలో ఆధ్యాత్మికత పెరిగి ఎక్కువమంది భాగవతం పారాయణ కార్యక్రమంలో విరివిగా పాల్గొని ప్రవచనాలను చక్కగా విన్నారు. వారంరోజుల పాటు ఉదయం, సాయంత్రం వేళలో గ్రామపెద్దలు చెలికాని వెంకట గోపాలకృష్ణ, సాలహరి తదితరులతోపాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేసిన అధికారులు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : గిరిజన బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సలోనిని బియ్యం అక్రమ నిల్వ చేసినందుకు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు,వివరాల్లోకి వెళితే ఈ నెల 24 వ తారీకున ఎంపిపి గోము వెంకటలక్ష్మీ కళాశాల పర్యటనలో భాగంగా ఉద్యోగుల నివాసంలో అక్రమంగా దాచి ఉంచిన 1700 కేజీల బియ్యాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన గిరిజన సంక్షేమశాఖ డిడి విజయశాంతి దర్యాప్తు జరిపి రిపోర్టును ఉన్నతాధికారుకు నివేదించడంతో జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు ఆమెను సస్పెండ్ చేసినట్లు ఐటిడిఎ పిఓ కట్ట సింహచలం తెలిపారు, తదుపరి విచారణ నిమిత్తం డిప్యూటీ కలెక్టర్ జాన్‌రాజ్‌ను నియమించినట్లు తెలిపారు.

కుడుము సారి సర్పంచ్ కాంతమ్మ ఆకస్మిక మృతి

కాంతమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు నివాళి

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని కుడుముసారి పంచాయతీ సర్పంచ్ బోండా కాంతమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. గడచిన వారం రోజులుగా అనారోగ్యానికి గురై విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ మరణ వార్త విన్న పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ శాసన సభ్యురాలు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల కన్వీనర్ పాంగి గణబాబు లతో కలిసి కాంతమ్మ స్వగ్రామమైన భీమన పల్లి వెళ్లి కాంతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాసన విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ కుడుము సారి పంచాయతీ నుంచి వైకాపా సర్పంచ్‌గా పంచాయితీలోని ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించారని, ఆమె లేని

లోటు పార్టీకి తీరనిదన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తదితరులు మాట్లాడారు. తల్లిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుమారుడు ఆ పంచాయతీ వార్డు సభ్యుడు సింహాచలం, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తమ్మంగుల, అన్నవరం సర్పంచ్ లు సలిమితి లక్ష్మయ్య, వంతల సన్యాసిరావు, కుడుముసారి వైస్ సర్పంచ్ కోటేశ్వర రావు, వైకాపా నాయకులు కార్యకర్తలు కాంతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రునయనాల మధ్య మంగళవారం కాంతమ్మ అంత్యక్రియలు ముగిశాయి.

మన రక్తదానం ఒకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి:పోలీస్ వారోత్సవాల సందర్భంగా రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహామూర్తి రంపచోడవరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఇదొక మంచి మార్గమన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పాలకవర్గంలో పద(గ)నిసలు

- సమావేశాల నుంచి వాకౌట్ చేస్తున్న వైసీపీ సభ్యులు
- చైర్‌పర్సన్ లేకుండానే రివ్యూలు
- అడకత్తెరిలో అధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీలోని పాలకవర్గంలో విభేదాలు చోటుచేసుకున్న పరిస్థితులు నెలకొన్నాయి.గత మూడు సమావేశాల నుంచి వైసీపీ పార్టీ పాలకవర్గ సభ్యులు వరుసగా సమావేశాల నుంచి వాకవుట్ చేస్తున్నారు.కొన్ని సందర్భాలలో చైర్ పర్సన్‌పై విభేదాలు కారణంగా సమావేశాల నుంచి వాకౌట్ చేయడం జరుగుతుందని వైసీపీ సభ్యులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వాస్తవానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వైసీపీ పార్టీకి చెందిన వారే, పాలకవర్గంలో అధిక శాతం సభ్యులు వైసీపీ పార్టీకి చెందిన వారే అయినప్పటికీ వీరి మధ్యలో విభేదాలు నెలకొనడంలో ఆంతర్యం ఏమిటో అని అటు పార్టీ వర్గాలకి ఇటు అధికారులకు అర్థం కాని సమస్యగా మిగిలిపోతుంది. వాస్తవానికి పాలకవర్గ సమావేశంలో ఏదైనా అంశాన్ని ఆమోదించడానికి సభ్యులకు ఇష్టం లేనప్పుడు ఆ అంశాన్ని ఆమోదించడం జరగదని ఒక అభ్యంతర (డి సెంట్) పత్రాన్ని చైర్మన్‌కు, కమీషనర్ కు అందజేసి ఆ అంశాన్ని వాయిదా వేయమని కోరవచ్చు. కానీ గత కొన్ని సమావేశాల నుంచి అజెండాలోని అంశాలను చదవక ముందే వైసీపీ సభ్యులు సమావేశాల నుంచి బయటికి వెళ్లడం జరుగుతుంది.ప్రజా పాలనపై దృష్టి సారించి మున్సిపాలిటీలో అభివృద్ధిని చేపట్టాల్సిన పాలకవర్గ సభ్యులే ఈ విధంగా సమావేశాల నుంచి వాక్ అవుట్ చేయడం వలన ప్రజా పాలనపై వీరికి చిత్తశుద్ధి ఉందా అన్న ప్రశ్న పట్టణ ప్రజల్లో నెలకొంటుంది. వీరి మధ్య ఏమైనా విభేదాలు ఉంటే పరిష్కరించు కోవాలి కానీ ఈ విధంగా సమావేశాల నుంచి వాక్ అవుట్ చేసి అభివృద్ధిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని

పాలకవర్గ సభ్యులుగా గెలిపించిన పలు వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమావేశానికి కొంతమంది పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కాకుండానే గౌరవ వేతనం పొందే నిమిత్తం సమావేశం జరిగిన అనంతరం కార్యాలయంలోని రిజిస్టర్ లో సంతకాలు చేస్తున్నారన్న సంఘటనలు ఉన్నాయి.గౌరవ వేతనం మీద ఉన్న ఆసక్తి ప్రజాపాలనపై ఈపాలకవర్గ సభ్యులకు లేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇదిలాఉండగా మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు లేకుండానే అధికారులతో శాసనసభ్యులు రివ్యూలు నిర్వహించడం పాలకవర్గ సభ్యుల్లో కొంతమందికి మింగుడు పడడం లేదు.పాలకవర్గ సభ్యుల్లోని విభేదాలు అధికారులకు తలనొప్పిగా మారాయి. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యుల్లో ఉన్న విభేదాలను పక్కనపెట్టి నేడు జరగనున్న పాలకవర్గ సమావేశంలో ఇరుపార్టీల సభ్యులు పాల్గొని మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై చర్చించి శాసనసభ్యుల సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మారుతున్న విద్యావిధానంలో భాగంగా టీచ్ ఆఫ్ రైట్ లెవెల్ అనే కార్యక్రమంలో 60మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు రాజవొమ్మంగి ఎమ్ఈఓ సత్యనారాయణ దొర తెలిపారు. 3 నుండి 10వ తరగతి వరకు తెలుగు, లెక్కలు బోధించే ఉపాధ్యాయులకు ఆధునిక బోధన పద్ధతులపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈవిధానం వలన ఇటు ఉపాధ్యాయులకు బోధన సులభతరమంగ ఉంటుందని, అటు విద్యార్థులకు చక్కగా అర్థమవుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎమ్ఈఓ సురారెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-సాలూరు : మండలంలో కరాసువలస పంచాయతీ దత్తివలస గ్రామ అంగన్‌వాడీ కార్యకర్త బొమ్మి.బంగారమ్మ(55) మంగళవారం గుండెపోటుతో మరణించారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం లో విధి నిర్వహణలో ఉండగా బంగారమ్మ కు గుండె పోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయారు.వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిచగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు.బంగారమ్మ భర్త గెల్లయ్య పాచిపెంట మండలం చాకిరేవువలస గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పనిచేయుచున్నారు.కుమారుడు పార్థసారథి, కుమార్తె సౌజన్య ఉన్నారు.బంగారమ్మ మరణంతో దత్తివలసలో విషాదఛాయలు నెలకొన్నాయి. బంగారమ్మ మరణం పట్ల తోటి అంగన్‌వాడీ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

పెదఘూశిలలో రీసర్వే పరిష్కార గ్రామసభ

విశాలాంధ్ర-మక్కువ : మార్కొండ పుట్టి పంచాయతీ పెదఘూశిల గ్రామంలో రీ సర్వేలో జరిగిన తప్పులను పరిష్కరించే విధముగా గ్రామసభ రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. రీ సర్వేలో మండలంలో మొదటగా చేసిన గ్రామాలలో పెదఘూశిల రెవెన్యూ గ్రామం కూడా ఉంది ఈ రెవెన్యూ గ్రామంలో రీ సర్వే మొదలైన వెంటనే సర్వే చేయడం వలన పొరపాటుగా తప్పుగా నమోదైన వాటిని పరిష్కరించడానికి గ్రామ సభ ఉదేశమని సిబ్బంది తెలిపారు. తప్పులను గ్రీవెన్స్ గా స్వీకరిస్తూ వాటిని పరిష్కారం చేస్తామని మండల సర్వేయర్ లింగమూర్తి తెలిపారు. గ్రామస్తులు నుండి గ్రామ సర్వే అసిస్టెంట్ పువ్వలమనీషా, గ్రామ రెవెన్యూ అధికారి ఆర్ తిరుపతిరావు తో సహా మరికొంతమంది గ్రామ సర్వే అసిస్టెంట్లు గణేష్, సురేష్, నాగరాజు, అరుణ్ రైతుల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

ఆరోగ్య కేంద్రంలో డిఐఓ తనిఖీలు

విశాలాంధ్ర-హుకుంపేట : స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అల్లూరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ సాధన తనిఖీలు నిర్వహించి ఆస్పత్రి రికార్డు పరిశీలించారు. ఇమ్యు నైజేషన్ ప్రోగ్రాంలో పిల్లల టీకాలు, బిసిజి టీకాలు ఏ విధంగా వేస్తున్నారని స్థానిక వైద్యాధికారి డాక్టర్ మోహన్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి అరికట్టాలంటే 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ టీకాలను వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టివి కోఆర్డినేటర్ శేషగిరి వెంకటేశ్వర్లు, టీబీ సూపర్వైజర్ సదానందం, ల్యాబ్ సూపర్వైజర్ నాగేష్ దొర, కోఆర్డినేటర్ ధనరాజ్, పీహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లావణ్య

విశాలాంధ్ర-కురుపాం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను రాష్ట్ర ట్రైకార్ మెంబర్ పువ్వల లావణ్య మర్యాదపూర్వకంగా కలిశారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టి కి తీసుకుని వెళ్లారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజనులకు కూటమి ప్రభుత్వం పాలనలో న్యాయం జరుగుతుందని గత ప్రభుత్వంలో పోలిస్తే కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కూటమి అండగా ఉంటుందని తెలిపారు. గిరిజనులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

యువత, విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

వివేకానంద ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ స్వామి సేవ్యానందజీ

విశాలాంధ్ర-గంగవరం : యువత, విద్యార్థులు స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో మెలగాలని శ్రీ రామకృష్ణ మిషన్ వివేకానంద ఇనిస్టూట్ డైరెక్టర్ స్వామి స్వామి సేవ్య నంద స్వామీజీ అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుకున్న పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువత విద్యార్థిని విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం సమాజ సేవా కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తొలిత ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమం బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రవచనాల ద్వారా భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాల్లో చాటారన్నారు. భారత దేశ మహిళలకు ఎంతో గౌరవం ఉందని, బాలికలు మహిళలు ఆ పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలిక విద్యకు స్వామి వివేకానంద ఎంతో కృషి చేశారని, నేడు బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద పుస్తకాలు అభ్యసించాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద జ్ఞాన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆశ్రమం బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే కృష్ణ, ఇంచార్జ్ బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి సత్యనారాయణ, పాపారావు, పిడి నాగమణి, ఆదయ్య, శ్రీ రామకృష్ణ మిషన్ సంచార వైద్యశాల కోఆర్డినేటర్. కానుమోను శ్రీనివాసరావు, ఇంజనీర్ బి.ఆర్.ఎస్ శ్రీకాంత్,రోహిత్, సాయి వెంకట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాలబాలికలు పాల్గొన్నారు.

పైడిమారమ్మ ఆలయ నిర్మాణానికి సమన్వయంతో పనిచేద్దాం : వీరేష్ చంద్రదేవ్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ అమ్మ వారి ఆలయ నిర్మాణానికి అందరూ సమన్వయంతో రాజకీయాలతో సంబంధం లేకుండా పని చేసి సకాలంలో పూర్తి చేయాలని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం యువరాజ వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలో గ్రామాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శాస్వత ఆలయం నిర్మాణం ప్రణాళిక బద్ధంగా శాస్త్రోక్తంగా జరగాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణంలో అందరూ భాధ్యత గా భాగస్వామ్యం కావాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అలాగే అవకాశం ఉన్న ప్రతీఒక్కరూ స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వర్తక సంఘం అధ్యక్షుడు బరాటం గుంపస్వామి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ జివి రమణమూర్తి, మాజీ జడ్పీటీసీ కెవి కొండయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, బూరుబు నారాయణరావు, నెల్లి శ్రీనివాస్, బలగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతంచేయాలి

ఏపీటీడీసి డైరెక్టర్ కె.వి.ఆర్

విశాలాంధ్ర-జి.మాడుగుల : జి మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు నాయకులు, కార్యకర్తలతో కిల్లు .వెంకట రమేష్ నాయుడు సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎలా జరుగుతుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో పార్టీ సభ్యులందరూ కలిసి సభ్యత్వ నమోదు వివరాలు ప్రతి ఒక్కరికి చెప్పాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకోవడానికి వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, వంటి సోషల్ మీడియా సాధనాలు ఉపయోగించి సులభంగా అవుతుందని, వీటిని ఉపయోగించి ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్లోనూ సభ్యత్వ నమోదు చాలా సులభంగా చేయవచ్చునని ఆయన చెప్పారు. అనంతరం మండల కేంద్రానికి వివిధ పంచాయతీలు నుండి వచ్చిన కార్యకర్తలతో పార్టీ సంబంధిత అంశాలు చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ గెమ్మెలి అప్పారావు, మాజీ ఎంపీటీసీలు కొఠారి చిన్న కొండబాబు, కోట లక్ష్మణరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా .వెంకట సురేష్ కుమార్, సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య, మత్స్యరాస సన్యాసిరాజు, మాతే లక్ష్మణరావు, పొట్టిగి నాగరాజు బోనంగి రామారావు మాదుల రామన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ర్యాలీ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మంగళవరం స్థానిక గుమ్మలక్ష్మీ పురంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్తూ నినాదాలు చేశారు. ఎమ్మార్వో వచ్చి విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, తమ ఆధీనంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం అని చెప్పారు. మిగతా సమస్యలు ఉన్నత అధికారులకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాదీవన, వసతి దీవన 3480 కోట్లు ఇవ్వాలి, కానీ ప్రభుత్వం విద్యార్థులకు పట్టించుకోని పరిస్థితి కనిపిస్తుంది. ఎస్ఎఫ్ఐగా పోరాటం చేస్తే మంత్రులు హామీ ఇచ్చారు, కానీ ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పలేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలి. పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో ఆరో ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, గిరిజన సంక్షేమ కళాశాల బాలుర బాలికల వసతి గృహాలలో బాత్రూమ్స్ అదనంగా ఏర్పాటు చేయాలి. అలాగే స్థానిక సమస్యలు పరిష్కరించాలి. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామనిచెప్పడం జరుగుతూంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎం.శివ, కురుపాం నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఎ.మహేష్, బి,జీవన్ బి,గిరీష్ ఎం రాజేష్,ఏ వినయ్ పాల్గొనడం జరిగింది.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఎంపీపీ కారం లక్ష్మి పరిశీలన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీ రేఖపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డుకు 5 లక్షలు మంజూరు అవటంతో సాయిబాబా గుడి నుండి సిసి రోడ్డు 143 మీటర్లు మేర పనులు ప్రారం భించారు. మంగళవారం ఎంపీపీ కారం లక్ష్మితో పాటు సిపిఎం బృందం సిమెంట్ రోడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదని రోడ్లన్నీ గోతులతో దారుణంగా ఉన్నాయని ఈ రోడ్డుపైన ప్రజలు రోడ్ల సౌకర్యాలు సరిగ్గా లేనందున ప్రజల ఇబ్బందులు పడుతున్నారని వర్షాలు వచ్చినప్పుడు రహదారిపై నడవాలంటే ప్రజలుచాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉందని వర్షం పడితే బురద అయి ప్రజలు నడవలేక నానా ఇబ్బందులు పడుతున్నారని మండలంలోని గల కొన్ని రహదారులు బాగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు మంజూరు చేపించామని గ్రామ ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఈ సిమెంట్ రోడ్డు వేస్తున్నామని సకాలంలో నిర్మాణ పనులు పూర్తిచేసి నాణ్యతతో నిర్మించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి. సంతోష్ కుమార్, మండల నాయకులు పంకు.సత్తిబాబు సోడి మల్లయ్య, పోడియం, శ్రీరామ్‌మూర్తి, హాజరత్, వడ్లది.రమేష్ క్షౌరం సుందరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల నాగేశ్వరరావు, లక్ష్మణరావు, ప్రకాష్‌రావు, గ్రామ ప్రజలు గంగాభవాని, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : అనుమతి లేకుండా బాణసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ తయారుదారులు గానీ.. విక్రయించే దుకాణదారులు గానీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బాణసంచా అమ్మకూడదన్నారు. జిల్లాలో శాశ్వత- తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే క్రాకర్స్ అమ్మాలన్నారు. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనావాసాలకు, విద్యా సంస్థలకు, హాస్పిటళ్లకు దూరంగా విక్రయాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, దీపావళి పండుగను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, సురక్షితంగా జరుపుకోవాలని, బాణాసంచా కాల్చేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు ఎస్పీ అమిత్ బర్దార్ సూచించారు.

ఉచిత వంట గ్యాస్ బండలను సద్వినియోగం చేసుకోండి

జనసేన మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు బుజ్జిబాబు, కృష్ణమూర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : ఉచిత వంట గ్యాస్ బండలను వినియోగ దారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జనసేన మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వంతల బుజ్జిబాబు, కిముదు కృష్ణమూర్తి అన్నారు. ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలసి మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంటి ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు దీపం పథకం అమల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం, నేడు ఉచిత వంట గ్యాస్ బండల ద్వారా పేద కుటుంబాలకు మేలు చేయాలని సంకల్పించారన్నారు. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను మహిళలు ఇతర అవసరాలకు వాడుకోనే విధంగా ఏడాదిలో 3 ఉచిత వంట గ్యాస్ బండలు అందించేందుకు ఎన్డీఏ కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్నికల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్క పథకాన్ని అమలులోకి తీసుకువస్తున్నారన్నారు. ఈనెల 31 నుండి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అందుబాటులోకి రానుందన్నారు. వంటింటికి లో మహిళలకు ఆర్థిక భరోసా ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హామీల అమలు విషయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమల్లోకి తీసుకొస్తుందని, ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సూపర్ సిక్స్ లో మహిళలకు ఇచ్చిన ఉచిత వంట గ్యాస్ హామీని దీపావళి నుంచి అమల్లోకి తీసుకొస్తుందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రస్తుతం గ్యాస్ బండ ధర రూ. 876లో కేంద్ర ప్రభుత్వ రాయితీ రూ. 25 పోను రూ.851 పూర్తి రాయితీ ఉంటుందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు తీసుకోవచ్చున్నారు. వాస్తవానికి దీపం పథకాన్ని గత టిడిపి హయంలో అమల్లోకి తెచ్చారన్నారు. ఇప్పుడు మళ్లీ ఉచిత వంట గ్యాస్ లను ఇవ్వనుండడంతో గృహిణీల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. నేటి (ఈనెల 29) నుంచి బుకింగ్స్ ప్రారంభం అయ్యాయన్నారు. దీపావళి రోజైనా ఈనెల 31న రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించిన వెంటనే మొదటి ఉచిత వంట గ్యాస్ బండను ఇళ్లకు డెలివరీ చేస్తారన్నారు. ఉచిత వంట గ్యాస్ బుక్ చేసుకోగానే లబ్ధిదారుడి ఫోన్ కు ఒక ఎస్ఎంఎస్ వస్తుందన్నారు. ఆన్లైన్లో గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలన్నారు. పట్టణాల్లో 24 గంటల్లోనూ, గ్రామాల్లో 48 గంటల లోపు ఆ సొమ్ము డీబీటీ విధానం ద్వారా వంట గ్యాస్ వినియోగ దారుని ఖాతాలో జమ అవుతుంద న్నారు. విధివిధానాలపై ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పౌరసరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారన్నారు. ఈ ఉచిత సిలిండర్లలో మొదటి బండను మార్చి 31వ తేదీ లోపు, రెండవది జూలై 31, మూడవది నవంబర్ 31వ తేదీ లోపు ఎప్పుడైనా తీసుకోవచ్చున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఇబ్బంది పడకుండా ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 1967 ని ఏర్పాటు చేసిందన్నారు. ఈకేవైసీ చేయించుకున్న ప్రతిఒక్కరూ ఈ పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులు టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గౌరవ అధ్యక్షుడు పింది రాజబాబు, మండల యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, ఐటీ ఇంచార్జ్, శెట్టి స్వామి. జన సైనికులు గోపినాయక రామ్ చరణ్. పాంగి సూరిబాబు. వంతల రాజన్. రమేష్,చిన్న, తెదేపా సీనియర్ నాయకుడు ఏనుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పు పి.హెచ్.సి, బాకురు ఉప కేంద్రం సందర్శన

విశాలాంధ్ర-హుకుంపేట : మండల పరిధిలో గల ఉప్పు పి.హెచ్.సి, బాకురు ఉప కేంద్రం సందర్శించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. మాత శిశువులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామ స్థాయిలో సందర్శనలు జరిపి మాతా శిశు మరణాలు నివారించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాక్సినేషన్ సమయానికి అందించాలని ఆయన సూచించారు. అనంతరం పి.హెచ్.సికి సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలు వైద్యాధికా రులకు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న అత్యవసర మందులను పరిశీలించారు, ల్యాబ్ ను తనిఖీ చేసి నమోదైన మలేరియా కేసులను అడిగి తెలుసుకు న్నారు. హెచ్.బి కిట్స్, ఆర్.డి.టి కిట్స్, మలేరియా నివారణ మందులు, ఓ.ఆర్.ఎస్, అత్యవసర మందులను, వ్యాక్సిన్ పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో జరుపుతున్న సుఖ ప్రసవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందస్తుగా ప్రసూతి సంరక్షణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. ఉన్నతాధికా సిబ్బంది ముఖ ఆధారిత అటెండెన్స్‌ను పక్కాగా నమోదు చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. తదుపరి కరకపుట్టులో జారోపిన ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంప్ ను సందర్శించారు. గ్రామాలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవల ను పరిశీలించారు. గ్రామ స్థాయిలో రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డా. రేఖ, యం.పి.హెచ్.ఇ.ఓ బి.లక్ష్మణ్ పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నుండి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వాకౌట్

- ఉపాధిహామీ పథకంలో వెండర్ విధానం రద్దు చేయాలి
- వైఎస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధుల డిమాండ్

విశాలాంధ్ర-బలిజపేట : మండల సర్వసభ్య సమావేశం మధ్యలో ఎంపీటీసీలు,సర్పంచులు వాక్ అవుట్ చేసిన సంఘటన బలిజిపేట మండల ప్రజా పరిషత్‌లో మంగళవారం జరిగింది.మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గుడివాడ నాగమణి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులు వెండర్ విధానం ద్వారా చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ సర్పంచులు ఎంపీటీసీలు నిరసన తెలియజేయగా గత మీ ప్రభుత్వం లోనే ఈ విధానము అమలులోకి తెచ్చారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకుని వచ్చారు. కొద్దిసేపు వాగ్యుద్ధం జరిగింది. వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్, విద్యాశాఖ అధికారి సింహాచలం, ఉపాధి హామీ ఏపీవో కేశవనాయుడులు శాఖల వారీగా అన్ని అంశాలను వివరించారు. ఉపాధి హామీలో 1326 గ్రామసభలు జరిగాయని, పనులు కోసం 4500 కోట్లు నిధులు మంజూరయ్యాయని, వి.చాఖరాపల్లి రోడ్డు కోసం నాలుగు కోట్లు నిధులు మంజూరయ్య అని తెలపగా చాకరాపల్లి సర్పంచ్ కురికి మోహనరావు గ్రామసభలో మంజూరైన పనులు గూర్చి చట్టబద్ధముగా ఉపాధి పనులు నిర్వహించాలని సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు జరగాలని చట్టం చెబుతుండగా కూటమి ప్రభుత్వము ఇందుకు విరుద్ధముగా వెండర్లు ప్రధాన ద్వారా పనులు చేపట్టి దోపిడీ చేస్తుందని ఈవిధానమునకు ప్రస్తిపలకాలని డిమాండ్ చేశారు. వైసిపి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను నిలదీశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ వెండర్ విధానం మీ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం హయాంలోనే అమలు చేశారని, దానిని ఈప్రభుత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో కలసి కట్టుగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలన్నారు. పెదపెంకిలో కాలువలు అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.మూడున్నర కోట్లు మంజూరు చేశారని తెలిపారు. మండలంలో పైలేరియా, కుష్టు వ్యాధి కేసులు ఇంకా నమోదు అవుతున్నాయన్నారు. పదోతరగతి ఫలితాల్లో రాష్ట్రంలో మన జిల్లాను మందంజలో ఉండేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అలజంగి రవికుమార్, ఎంపీడిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ రత్నకుమారి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కలిసి రావాలి : ఎంపీపీ బోయిన కుమారి

విశాలాంధ్ర-జీకే విధి : గూడెం కొత్త వీధి మండలంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ బోయినకుమారి అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మండల అభివృద్ధిపై మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ మండలంలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పథకాల అమలుపై చర్యలు తీసుకోవాలని కోరారు మండలంలోని పలు ప్రాంతాలలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు జరిగే విధంగా అధికారులు ప్రణాళిక రూపొందించాలని ఆమె కోరారు జరుగుతున్న పనులను వేగవంతంగా చేపట్టే విధంగా ప్రతి అధికారి సమిష్టి కృషితో కార్యక్రమాలు అమలు చేయాలని మండలంలోని ఇటీవల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయడం జరిగిందని వాటిని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే మండలంలోని వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టే పనుల వివరాలను ఎంపీటీసీ సర్పంచుల దృష్టికి తీసుకువచ్చారు వీటిపై గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ మండల పరిషత్తు సర్వసభ సమావేశం ప్రతిసారి తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు అనేక సమస్యలపై సతమతమవుతుంటే వాటిని పరిష్కరించాల్సిన సర్వసభ సమావేశాల్లో తీసుకుంటున్న పనులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు స్పష్టంగా తెలియ జేయడం లేదన్నారు మండలంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చాలా ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు అలాగే విద్య వ్యవస్థ ద్వారా విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తున్న చాలా ప్రాంతాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్య అంధక ఇబ్బందులు పడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు మండల ప్రజా పరిషత్ కు గత మూడు సంవత్సరాలుగా వస్తున్న నిధులు వివరాలను వాటి పనుల వివరాలను ఎంపీటీసీ సభ్యులకు తప్పనిసరిగా తెలియజేయాల్సిన బాధ్యత మండల ప్రజా పరిషత్తు అధికారులకు ఎంపీపీకి ఉందని వాటిని తప్పనిసరిగా తెలియజేయా లని ఆయన కోరారు అలాగే వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపడుతున్న పనులను ఎంపీటీసీలకు సర్పంచ్లకు తెలియజేశారు.

జిల్లా నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురంమన్యం జిల్లానేర సమీక్ష సమావేశంను జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి మంగళవారంనాడు నిర్వహించి జిల్లాలో మానవ అక్రమరవాణ, వెట్టిచాకిరి రద్దుచట్టం వంటి అంశాల మీద మరియు %×%4 సి,సమన్వయ పోర్టల్, ఐఆర్ఎడి అప్లికేషన్ తదితర అంశాలపై వివరించారు. జిల్లాలోపెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174సిఆర్ పిసి కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు మరియు వ్యక్తుల పూర్తిసమాచారం తెలుస్తుందని అది అందరికి ఉపయోగపడేలా దోహదం చేస్తుందని తెలిపారు. స్టేషనులో పాత నేరస్తులపై ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్ వంటి హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలని,అలాగే రౌడీలు,కేడీలు, సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ పూర్తి సమాచారం నమోదు చేయాలని ఆదేశించారు. సైబరు మోసాలు జరగకుండా చూడాలని, ప్రజలకు సైబరు మోసాలు, డిజిటల్ అరెస్టు, ఏటీఎం మోసాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబరు మోసానికి గురైతే 1930 కు లేదా సైబరు క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు అయ్యే విధంగా చూడాలని, బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతీ అధికారి, సిబ్బంది ఐ4సి, సమన్వయ, ఎన్సిఆర్పీ పోర్టల్ గురించి అవగాహనా కలిగి వుండాలన్నారు. అదేవిధంగా కాలానుగుణంగా టెక్నాలజీ మీద పరిణితి చెందాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి వద్ద కాషనరి బోర్డులను ఏర్పాటు చెయ్యాలని, స్టాపర్స్ ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ రోడ్డుకి కలిసే రోడ్ల జంక్షన్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులను వారి పరిధిలో గల ఆక్సిడెంట్ కేసుల వివరాలు అడిగి అవి ఏవిధంగా జరిగాయో అడిగి తెలుసుకొని,జరిగిన ప్రదేశాలలో ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలియజేసారు, అదేవిదంగా ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం చేసుకొని తగు చర్యలుచేపట్టాలన్నారు. వాహనరాకపోకలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడాలన్నారు. రహదారుల మీద గుంతలు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కావున వాటిని పూడ్చి ప్రమాదాలు నివారించాలని ఆదేశించారు.ప్రమాదం జరిగిన వెంటనే పూర్తిసమాచారాన్ని ఐఆర్ఎడి అప్లికేషన్‌లో పొందుపర్చాలన్నారు. ఈకార్యక్రమంలో మానవ అక్రమరవాణ, వెట్టిచాకిరి రద్దు చట్టాలపై న్యాయవాదిఎం.మణిచే మరియు ఐ ఆర్ ఎ డి అప్లికేషన్ పై శ్రీధర్ లచే అదికారులకి అవగాహన కల్పించి వాటి మీద ఏమైనా సందేహాలను నివృత్తి చేసారు. ఈసమావేశంలో ఆదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సురాన అంకిత, పోలీస్ అధికారులు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

సబ్ కలెక్టర్ కల్పశ్రీ

విశాలాంధ్ర-వై.రామవరం : మండలంలో భూముల రీ సర్వే పనులు,మ్యూటేషన్ మార్పులు త్వరిత గతిన పూర్తి చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం వై.రామవరం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బిఎల్ఓ, వీఆర్వో, వీఆర్ఏ లకు సూచనలిచ్చారు.ఎవరైనా విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.వలు గ్రామాల్లో గ్రామసభల ద్వారా బూమి యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామం లో ఇంకా అనుమతి మంజూరు కానీ ఇండెన్ గ్యాస్ గోడౌన్ తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక సామాజిక ఆసుపత్రి లో రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, డిటి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 3కి చట్టబద్ధత తర్వాత మెగా డీఎస్సీ భర్తీ చేయాలి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: జిఒ నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించిన తర్వాత మెగా డీఎస్సీ భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీఓ నెంబర్ 3ను అమలుపరచకుండా ఎన్ని మెగా డీఎస్సీలు భర్తీ చేసిన గిరిజనులకు న్యాయం జరగదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం అయినా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిరిజన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టి.సోమేశ్వరరావు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం : మాదక ద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. వసతి గృహాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. వసతి గృహాలు , పాఠశాలల్లో విద్యార్థుల పర్యవేక్షణ పక్కాగా ఉండి మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. సరిహద్దు ప్రాంతంలోను, రవాణా లోను గట్టి నిఘా ఉండాలని ఆయన చెప్పారు. పోలీసు సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై గట్టి చర్యలు చేపట్టామన్నారు. ఆసుపత్రుల్లో భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోర్డులు ఏర్పాటు చేయాలని, రెసిడెంట్ డాక్టర్ లు, నైట్ డ్యూటీ డాక్టర్ ల భద్రత చర్యలు తీసుకోవాలని అందుకు సెక్యూరిటీ రూం ఏర్పాటు చేయాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖ ను సూచించారు. అదనపు ఎస్పీ డా. ఓ దిలీప్ కిరణ్ మాట్లాడుతూ గంజాయి రవాణా చేస్తున్న వారిపై ఐదు కేసులు నమోదు చేసి, ఐదు వాహనాలను సీజ్ చేశామన్నారు. 2024 సంవత్సరంలో మొత్తం 28 కేసులు నమోదయ్యాయని, 56 మందిని అరెస్టు చేశామని ఆయన వివరించారు. 2019 నుండి ఇప్పటి వరకు 147 మందిని అరెస్టు చేయగా 123 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని చెప్పారు. పి కొనవలస , ఇతర ప్రాంతాల్లో డ్రోన్, స్నిఫర్ డాగ్‌తో ప్రయోగాత్మకంగా తనిఖీలు నిర్వహించా మన్నారు. ఈసమావేశంలో జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి సుబ్బారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డా ఎం వినోద్ తదితరులు పాల్గొన్నారు.